తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం 18 మార్చి 2026 | పేజీలు : 8

Follow :




## రేకుర్తి పట్టా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలి

**రేకుర్తి మార్చి 17, (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించిన కార్పోరేటర్లు రేకుర్తి విద్యానగర్ పట్టా భూములపై విధించిన 22/ం పై సత్వరమే విచారణ జరిపి రేకుర్తి విద్యానగర్ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 21 డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం , 20 డివిజన్ కార్పొరేటర్ పర్వతం మల్లేశం , 19 డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్ , మరియు కాంగ్రెస్ కార్పొరేటర్లు వైద్యుల అంజన్ కుమార్ , మల్లికార్జున రాజేందర్ , కాంతాల జగన్ రెడ్డి మరియు సభ్యులు అందే శ్యాంసుందర్, పచ్చునూరి నరేందర్, ఆకుల కృష్ణ, భూపతి రవి, గంగారెడ్డి పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పేద ప్రజల పార్టీ

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్



**ఎల్లారెడ్డిపేట, మార్చి 17, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపెల్లి గ్రామంలో బత్తుల రాజమణి ఆశయ్య, బండలింగంపల్లి గ్రామంలో మెతుకు సుజాత బాలచందర్ యాదవ్‌ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని మంగళవారం గృహప్రవేశ వేడుకలు జరుపుకోగా ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఏఎంసి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగంలు హాజరై గృహప్రవేశాలు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఇస్తున్న దేశంలో ఏకైక రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి నిధులు ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నారని సాబేర బేగం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సత్తయ్య, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ యాదవ్, పవిత్ర, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సాహెబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు ప్రభుత్వం అందించిన దుస్తుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, మార్చి 17, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగా సందర్భంగా పంపించిన ఈదా కా తోఫా 300 దుస్తుల కిట్‌ను మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల ముస్లీం మైనార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను, కులాలను సమానంగా చూస్తుందన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, చెన్ని బాబు, గుర్రం రాములు, మెండే శ్రీనివాస్‌యాదవ్, గుర్రాల రాజిరెడ్డి, గంట శ్రీనివాస్, ముస్లీం కమిటి మసీద్ అధ్యక్షులు జహంగీర్, అయూబ్, ఉపాధ్యక్షులు సయ్యద్ లాల్ మహ్మద్, డీలర్ బాబా, రఫీక్‌లు పాల్గొన్నారు.

# నా బలం, నా బలగం కార్యకర్తలే

**- అధికార ప్రతినిధిగానే కాదు- ఆత్మీయ ప్రతినిధిగా ఉంటా**

**- బిజెపి కార్యకర్త అవ్వడం అదృష్టం - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్**



**వేములవాడ(జనంసాక్షి):** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వేములవాడ నియోజకవర్గ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు నియామకంపట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని శ్రీనివాస్ కళ్యాణ మండపంలో మంగళవారం బీజేపీ నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వికాస్ రావును శాలువాలు, గజమాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన వికాస్ రావుకు ఇలాంటి గౌరవప్రదమైన పదవి రావడం గర్వకారణమన్నారు. ఆయన సేవలు పార్టీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ అధికార ప్రతినిధిగా కాదు...ఆత్మీయ ప్రతినిధిగా ఉంటా అని తనపై నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్టానానికి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. నా బలం నా బలగం కార్యకర్తలే అంటూ కార్యకర్తలే పార్టీకి కీలక పాత్ర అని అన్నారు. కార్యకర్తగా కష్టపడి పనిచేయడం, నిబద్ధత, ప్రజల కోసం పని చేయాలనే తపన కూడా చాలా ముఖ్యం. అది కేవలం బిజెపి కార్యకర్తలకే చెందుతుంది అని ఆత్మీయ సన్మాన సభలో వికాస్ రావు మాటలతో కార్యకర్తల్లో జోష్ నింపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట ముచ్చట చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, వివిధ మోర్చల నాయకులు, బూత్ అధ్యక్షు లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం

**○బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ**



**కోనరావుపేట(జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షులు మిరియాల కర్ బాలాజీ అన్నారు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట తాసిల్దార్ వరలక్ష్మి కి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు, భూ సమస్యలపై భూభారతి కార్యక్రమం చేపట్టారు కానీ ఇప్పటివరకు భూసమస్యలు తీర్చలేదు యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు అంద లేదన్నారు,గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు, రైతులకు రైతు భరోసాను అందజేయాలని రెవెన్యూ కార్యాలయంలోదరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, మండల పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ బిజెపి మండల నాయకులు చింతల పర్శరాములు జింక వెంకటి మోతుకుమోహన్ పిల్లి వెంకటేష్ రవీందర్ గౌడ్ మధు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**ముత్తారం మార్చి 17(జనంసాక్షి)** ముత్తారం మండలం మైదంబండ గ్రామపంచాయతీ పరిది లోని రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా మైదంబండ క్లస్టర్ చెందిన మచ్చుపేట గ్రామానికి సంబంధించిన రైతులకు (ఎన్ఎంఎన్ఎఫ్)పైన అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించి కృషిసఖిలకు ధ్రువీకరణ పత్రాలను మండల వ్యవసాయ అధికారి అనూష అందజేశారు.మంగళవారం శిక్షణ పొందిన 125 కృషిసఖీలు తమ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులకు సహాయపడవలసి ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయంలో ముఖ్యపాత్ర వహించే మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయంలో ప్రావీణ్యత పొందడంతో ఇబ్బంది లేకుండా ఈ పద్ధతిలో వ్యవసాయం చేయవచ్చునని అందువలన మహిళా రైతులను ముందు వరుసలో ఉంచి ఈ విధానంలో శిక్షణ ఇచ్చామని తెలిపారు.అంతేకాకుండా గ్రామంలోని రైతులు సహజ వ్యవసాయ వైపు మళ్ళీ ఖర్చులను తగ్గించుకొని భూ సారాన్ని పెంచుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మైదంబండ సర్పంచ్ బియ్యని శివకుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు హారిక, సౌమ్య తోపాటు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**గన్నేరువరం, మార్చి 16 (జనంసాక్షి):**గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజి వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాజ్ కుమార్, శ్రీకాంత్ లు ద్విచక్ర వాహనంపై గుండపల్లి స్టేజి రోడ్డు మూలమలుపు క్రాస్ చేస్తున్న సమయంలో కరీంనగర్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న టాటా పంచ్ కారు దూసుకెళ్లి బైకును ఢీ కొట్టింది. ఈ క్రమంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డు పై కింద పడ్డారు. హుటాహుటిన స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొమ్ము రాజ్ కుమార్ వయస్సు (26) మృతిచెందగా మరో వ్యక్తి శ్రీకాంత్ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు పెద్దమ్మ కుమారుడు వేలుపుల తిరుపతి ఫిర్యాదు మేరకు కారుని అజాగ్రత్తగా అతివేగంగా నడిపిన వ్యక్తి మల్లోజుల అన్వేష్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలర్ బహూకరణ



**గన్నేరువరం, మార్చి 17 (జనంసాక్షి):** గన్నేరువరం పోలీస్ స్టేషన్లో సందర్శకులకు చల్లని నీరు అందించాలని సంకల్పంతో గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి సొంత నిధులతో 15వేల విలువగల, కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ని మంగళవారం పోలీస్ స్టేషన్ కు ఎస్సై జి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభించారు. కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ని అందించిన దాతలకు ఎస్సై నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సతీష్, వార్డు మెంబర్లు మచ్చ సాయి కృష్ణ, ఏలేటి శ్రీకాంత్, వేదిరే విజేందర్, రంగనవేని సతీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరలు పెంపుపై సిపిఐ నాయకులు నిరసన

**గన్నేరువరం, మార్చి 16 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు పై సిపిఐ నాయకులు గన్నేరువరం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు ఇరాన్ పై దాడులు కొనసాగిస్తున్న ఈ నేపథ్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి, మండల సహాయ కార్యదర్శులు పిప్పల కనుకయ్య, కూన మల్లయ్య, గన్నేరువరం గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి, మండల నాయకులు ఎండీ నయ్యిం, రాపోలు రాజమల్లు, చొక్కాల శ్రీనివాస్, సామ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**మల్లాపూర్,మర్చి17(జనంసాక్షి)** మండలం లోని చిట్టాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద వ్యవసాయ శాస్త్రవేత్తల చేత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. , వ్యవసాయ అధికారి లావణ్య. మాట్లాడుతూ. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన ఎరువులు పురుగుమందులు ఉపయోగించకుండా ప్రకృతి సిద్ధమైన పదార్థాలతో పంటలు పండించడం వల్ల నేల ఆరోగ్యము పర్యావరణం రైతుల ఆరోగ్యము కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ విధానం వలన నేలలోజీవ అణువులు పెరుగుతాయి తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయవచ్చు మంచి నాణ్యత గల ఆహారం ఉత్పత్తి అవుతుంది రైతు ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా వచ్చిన సాయిల్ హెల్త్ కార్డ్స్ మరియు కిట్స్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సంపతి శంకరమ్మ ముత్తంపేట సర్పంచ్ తేలు నరేష్, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చైర్మన్ వాకిటి భూమారెడ్డి,ఉప సర్పంచ్ బాలిని ప్రణయ్ గౌడ్, వార్డు సభ్యులు శంకర్, వంశీ ,సంధ్య, గజానంద్ వైష్ణవి ఐజానీ రాజేష్, సెక్రటరీ అశోక్ పాల్గొన్నారు.రైతులు ఎర్రోలు వెంకటేశ్వర్లు, మహేష్ రాజేశ్వర్ రెడ్డి జీవన్ శ్యామ్ విక్రమ్ రజిత పాల్గొన్నారు.

## మారుపేర్ల డిపెండెంట్‌లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వినతి

### గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు డిమాండ్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 17 (జనంసాక్షి):** సింగరేణిలోని మారుపేర్ల డిపెండెంట్‌లకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, నిలిచిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ వెంటనే రిఫండ్ చేయాలనీ, డిమాండ్ చేస్తూ ఆర్జీ-2 ఏరియా అన్ని గనులు, డిపార్టుమెంట్లపై ధర్నాలు నిర్వహించి అధికారులకు మోమోరాండం అందజేశారు. మంగళవారం వివిధ గనులు, ఓసీపీలు, డిపార్టు మెంట్లపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకుంటే సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి కంది రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, సహాయ కార్యదర్శులు శ్యాంసన్, గంధం సాంబశివరావు, బ్రాంచ్ నాయకులు సంపత్, మహేందర్, రవికుమార్, కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, పిట్ కార్యదర్శులు మహేందర్, కుమారస్వామి, తాళ్ల నారాయణ, వెంకటేష్, రమేష్, శ్రీధర్, నాయకులు రాకేష్, తిరుపతి రెడ్డి, రవీందర్, సతీష్, రవికుమార్, కొమురయ్య అక్రమ్, సదయ్య , వెంకట్రావు, కుమారస్వామి, అశోక్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1లో.... సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో ఓసీపీ-1 ప్రాజెక్టు ఆవరణలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి డీటీ రావు ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రాజెక్టు మేనేజర్ పాపయ్యకు అందజేశారు. సింగరేణిలో అనేక పెండింగ్ సమస్యలున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, కె. నర్సింహ్మా రెడ్డి, శ్రీనివాస్, సల్లా శేఖర్ పంజా రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో 20న ఆయుర్వేద వైద్య శిభిరం

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 17 (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-2 ఏరియా 8వకాలనీలోని సిఈఆర్ క్లబ్‌లో ఈ నెల 20న ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఏజీఎం (ప) పీ. అరవింద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షిచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, అస్తమా, చర్మవ్యాధులు మొదలైన వాటికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమం

**మల్లాపూర్, మర్చి17(జనంసాక్షి** )ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజున క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించడం, పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్టేషన్ లోని రికార్డు శుభ్రపరచటం, పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండడం ద్వారా ప్రజలకు మంచి వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్సై అనిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొనరు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కౌన్సిలర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణ 13 వ వార్డ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ నాయకులు. తనిఖీ చేశారు.కామారెడ్డి పట్టణ 13 వ వార్డ్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం వార్డు కౌన్సిలర్ ఆకస్మత్తుగా తనిఖీ చేసి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే పాఠశాల పరిశరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని మరియు విద్యార్థులకు సరైన విద్యను అందించాలని పాఠశాల సిబ్బందికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తునూరి రవి పాటిల్, పెద్ద పోతన్న గారి రాజేష్, ఒడ్డెమ్ సందీప్, రాయల రాజు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ఈవోగా రమేష్

**ముస్తాబాద్ మార్చి 17 (జనం సాక్షి )**
ముస్తాబాద్ పట్టణ కేంద్రం ఈవోగా గజవెల్లి రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రమేష్ సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శిగా పనిచేసే ముస్తాబాద్ కు బదిలీపై వచ్చారు. ముస్తాబాద్ కార్యదర్శి మెదక్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు.

## జనాభా గణన ఆధారంగా అన్ని పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17 (జనం సాక్షి)జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయని అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు.ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని,అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఎంఎంఎస్ పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ శిక్షణ లో సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని

## బోధన్, సాలూరలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన



బోధన్, మార్చి 17 ( జనంసాక్షి ) : రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు “సహించదు తెలంగాణ” అనే కార్యక్రమం పేరిట బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, సాలూర మండల పార్టీ అధ్యక్షులు రావుబా గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా పథకాలను అర్హులందరికీ తక్షణమే అందజేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సాలూరు మండల పార్టీ అధ్యక్షులు రావుబ గంగాధర్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదు అన్నారు, నిరుద్యోగ భృతి, కళ్యాణలక్ష్మి తులం బంగారం, రైతు భరోసా , విద్యార్థినులకు స్కూటీలు అంటూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు,ఈ పథకాలన్నీ తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాజులదేవి పవన్ కుమార్, మిర్జాపురం అరవింద్ , సీనియర్ నాయకులు వాసు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గౌతంగౌడ్ , నాయకులు స్వప్నిల్, దుర్గా ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీను, అనీల్, కిరణ్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ విజయవంతం అయిన 48 గంటల ధర్నా,వంటావార్పు



కరీంనగర్ క్రైమ్ మార్చి 17 ( జనం సాక్షి ) జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్స్ ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయం తీసుకోవాలని,ఇతర సమస్యల పరిష్కారం కోసం సరిపడా నిధులు కేటాయించాలనీ 48 గంటల నిరవధిక ధర్నా, వంటావార్పు, సామూహిక భోజనాలు విజయవంతం అయ్యింది.అనేక ఇబ్బందులు భరించి రాత్రి టెంట్ కింద పడుకున్నారు.ఈ కార్యక్రమంకి ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి,ఎఐటియుసి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి,ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి ముకుంద రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు,సహాయ కార్యదర్శి సుంకరి సంపత్,రాయికంటి శ్రీనివాస్,ఎఐటియుసి రాష్ట్ర నాయకులు పుల్లెల మల్లయ్య,ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు పున్నం రవి మద్దతు ఇచ్చారు. మేనిఫెస్టో లో ఆశ వర్కర్స్ లకు ఫిక్స్ వేతనం రూ.18000 చెల్లిస్తామని ఓట్లు వేయించుకొని చాలా మోసం ఉన్నట్లు తెలుస్తోంది.గత సమ్మె సమయంలో ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50వేలు మట్టి ఖర్చులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రసూతి సెలవులు, ఆదివారం, పండగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే జి.ఓ లను జారీ చేయాలి.ఎ.ఎన్.సి., పి.ఎన్.సి టార్గెట్స్ ను రద్దు చేస్తూ వెంటనే జి.ఓ. లను జారీ చేయాలి. ఆశాలకు పెండింగ్ పారితోషికాలు, పి.ఆర్.సి ఏరియర్స్, లెప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి.ఆశాలతో ఎన్.సి.డి ఆన్లైన్ పని చేయించకూడదు. స్పూటం డబ్బాలు మోయించకూడదు.ఫిబ్రవరి నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి.భవిష్యత్తులో పారితోషికాలు సకాలంలో చెల్లించాలనీ కోరారు.లేకుంటే దేనికైనా సిద్ధంగా ఉన్నామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాల్వ సారిక, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ,రజిత,సరిత,లత,జిల్లా సహాయ కార్యదర్శులు సుమలత,శ్యామల,సరోజన,లావణ్య,సుమ తదితర 300 మంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## మైనార్టీల కోసం కృషి చేస్తున్న ఏకైక సర్కారు కాంగ్రెస్

## పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్



బోధన్, మార్చి 17 ( జనంసాక్షి ) : మైనారిటీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ స్పష్టం చేశారు. మంగళవారం గ్రామంలో ప్రభుత్వం మైనార్టీలకు అందించిన రంజాన్ తోఫాలను సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ మహమ్మద్ షబ్బీర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హయాంలో బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గల మైనార్టీలకు పెద్దపీట వేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయల నిధులను అందించడం జరిగిందన్నారు. గ్రామంలోని మైనార్టీల అభివృద్ధి కోసం నాతో పాటు పాలకవర్గ సభ్యులు వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని మద్ది రచన సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్ పోతరెడ్డి, హైమద్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతపై అవగాహన



మంథని, ( జనంసాక్షి ) : జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి రైతులకు, రామగిరి మండలం కల్వచర్లకు చెందిన రైతులకు మంగళవారం గుండారంలోని రైతు వేదిక లో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా శిక్షణ అందించారు. ఈ దృశ్య శ్రవణ మార్గం మాధ్యమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలు అందరికీ వివరించారు. శిక్షణ కార్యక్రమంలో సిద్దిపల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద, కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, రామగిరి మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, అనూష, రైతులు పాల్గొన్నారు.

## రుద్రంగి పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మంచే రమేష్

రుద్రంగి మార్చి 17 (జనం సాక్షి)రుద్రంగి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించగా మంచే రమేష్ విజయం సాధించారు. మంగళవారం జరిగిన ఈ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు పోటీ పడగా, మంచే రమేష్ 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇట్టి ఎన్నిక 2026?28 కాలానికి రెండు సంవత్సరాలపాటు సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ మంచే రమేష్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ... సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, అన్ని వర్గాల సభ్యులను సమన్వయం చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త అధ్యక్షుడు మంచే రమేష్ మాట్లాడుతూ... సంఘ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భార్గవ్ కుటుంబానికి సీతారామ సేవా సమితి అండగా ఉంటుంది



గోదావరిఖని, జనంసాక్షి :భార్గవ్ కుటుంబానికి సీతారామ సేవా సమితి అండగా ఉంటుందని ఆ సంస్థ సభ్యులు పేర్కొన్నారు. గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన సింగరేణి యువ కార్మికుడు భార్గవ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇప్పటికే భర్త, పెద్ద కుమారుడిని కోల్పోయిన తల్లి ఇప్పుడు మిగిలిన ఒక్క కొడుకు కూడా చనిపోవడంతో గుండెలవిసేలా విలపిస్తోంది. ఈ విషాద ఘటన స్థానికులను కదిలించింది. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. భార్గవ్ తల్లిని ఓదార్చి, ఆమెకు బియ్యంతో పాటు నెలసరి నిత్యావసర సరుకులు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ సమితి సభ్యులు ప్రతి నెలా కొంత మొత్తం జమ చేసి అవసరమైన వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి తోడ్పడుతున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి శశికళ, కంది సుజాత, గాదం సరితలక్ష్మి, ఇమ్మడి శారద, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ



**చిగురుమామిడి మార్చ్ 17(జనంసాక్షి):**తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకుంటూ వారి జీవితాల్లో సంతోషాలు నింపడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఉల్లంపల్లి సర్పంచ్ అలవాల శంకర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉల్లంపల్లి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక కాష తుర్క మసీదు ప్రాంగణంలో రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తూ,ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు ఈ తోఫా ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పంపిని చేయటం జరిగిందని సర్పంచ్ శంకర్ పేర్కొన్నారు.రంజాన్ అనేది త్యాగం, సహనం,దానం,సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా,పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడటమే కాకుండా,వారి ఆనందాన్ని రెట్టింపు చేస్తుందన్నారు.గ్రామంలో సామరస్య వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.రంజాన్ పండుగ సందర్భంగా ఉల్లంపల్లి గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రచార కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,మాజీ జడ్పీటీసీ గీకూరు రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కానవేణి శివ కుమార్,వార్డు సభ్యులు సయ్యద్ షరీఫ్,ఆర్ ఐ నాగరాజు,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,జిపిఓ రాములు,చీమూర్తి నర్సయ్య,ఎస్ డి కామాల్,అలీఫ్,ప్రజాప్రతినిధులు, అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏఆర్పి క్యాంపులో ఇఫ్తార్ విందు



**ఎడపల్లి, మార్చి 17 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంపు గ్రామంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఎసిపి శ్రీనివాస్, మండల తహసీల్దార్ దత్తాద్రి పాల్గొని రంజాన్ పండుగను పురస్కరించుకొని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరాల నుండి రంజాన్ ను పురస్కరించుకొని ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా మండలంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేయడంతో పాటు వారి వెన్నంటే ఉంటూ వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిపరిచే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మునుముందు సైతం కాంగ్రెస్ పార్టీ మైనారిటీల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్, ఉప సర్పంచ్ బాబా, తోట రాజశేఖర్, అబ్దుల్ వాహబ్ బారి, జిలానీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉబేద్, మసీదు కమిటీ కార్యదర్శి అబ్దుల్ బాసిద్, ఫరీద్ మోల్ సాబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సే సెల్ అధ్యక్షులు ఈరంటి లింగం, జైతాపూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, రంజిత్, మస్తాన్, కొప్పు రాజు, శ్రీనివాస్, టి రాజు, సూర్యకాంత్, నాంపల్లి, రాము గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ వద్ద జిపి కార్మికుల అరెస్టు

**ముస్తాబాద్ మార్చి 17 (జనం సాక్షి)**

అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ వద్దకు చేరుకోగానే హైదరాబాద్ పోలీసులు ముస్తాబాద్ కు చెందిన జిపి మండల అధ్యక్షులు లోకి శ్రీనివాస్ తో పాటు వివిధ జిల్లాల నుండి గ్రామాల నుండి అత్యసంఖ్యలో జిపి కార్మికులను అరెస్టు చేసి పోలీసులకు తరలించినట్లు తెలిపారు సపై కార్మికుల మండల అధ్యక్షుడు లోకి ని శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి జీతాలు లేక కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందుల పాలవుతున్నాము ప్రభుత్వానికి సపైయి కార్యక్రమాల మీద కనికరం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బకాయి ఉన్నటువంటి జీతాలను వెంటనే చెల్లించి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కరపత్ర ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పి వెంకటేశ్వర్లు, సమాచార హక్కు చట్టం 2005 కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీంలు కలిసి సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో సహా చట్టం - 2005 పూర్తిస్థాయి పూర్తిస్థాయిలో అమలు అవుతుందని ఆర్ ఎం ఓ యాదగిరి అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచార హక్కు చట్టం - 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పి. వెంకటేశ్వర్లు సమాచార హక్కు చట్టం - 2005 అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు అందుబాటులో ఉంటాయి, వాటిపైన ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి,మరియు అఫిలేట్ అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయి, కావున ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని సంబంధిత ఆసపత్రులలో దరఖాస్తు చేసుకొని 30 రోజులలో సమాచారం పొందవచ్చునని తెలియజేశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం 2005 ఆమలు విషయమై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగ్రత్తనీ చేస్తున్న పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మరియు ప్రతినిధులను అభినందించారు, అలాగే అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ యాదగిరి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి యు భాగ్యలక్ష్మి,జిల్లా ప్రతినిధులు బట్టు శ్రీనివాస్, ఎం సుధాకర్, రామచందర్, ఎం.వి భాస్కర్, సల్లకృష్ణ, అన్వర్ గోరి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుంటే సమ్మె కు పిలుపు నిస్తాం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మె కు పిలుపు నిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్ లు, ఓసిపి 5 లలో ధర్నాలు నిర్వహించి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాలు అధికారుల కు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 51 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులు కేటాయించాలని, ఏసిబి విచారణ పేరుతో నిలిపి వేసిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించాలని, మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిస్మిస్ కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు, సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఈ నెల 18 నుంచి 30 వరకు సేవ్ సింగరేణి పేరుతో గోలేటి నుండి కొత్తగూడెం వరకు పోరు జాత నిర్వహించి హెడ్ ఆఫీస్ ను ముట్టడిస్తామని, ఇందులో భాగంగా ఈ నెల 22 న గోదావరిఖని కి పోరు జాత వస్తుందని, ఇట్టి జాతా గోదావరి బ్రిడ్జి నుంచి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు. కార్మికుల సమస్యల ను పరిష్కారం చేయకుంటే ఎప్రిల్ లో సమ్మె కు పిలుపు నివ్వడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ తో పాటు ఫిట్ కార్యదర్శులు సంకె అశోక్, మాదన మహేష్, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్, దాసరి అనిల్, కే.విజయలక్ష్మి, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, ఎం.ఎ. గౌస్, కలవేణి రాజేష్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, గౌడిశల నరేశ్, పొన్నం రంజిత్, అజీం, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, ఇజ్జగిరి రాజు, ఎం.సత్యనారాయణ, చంద తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, దోరగండ్ల మల్లయ్య,బి.సమ్మయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యని హత్య చేసిన భర్త



**కథలాపూర్ మార్చి 17(జనం సాక్షి )** క్రైమ్ కోరుట్ల : మండలంలోని మాదాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి బార్య వైష్ణవి వయస్సు 20 గర్భిణీ అని చూడకుండా భర్త హరిబాబు వయస్సు 26 గొంతు నలిపి, కత్తితో పొడిచి చంపాడు. స్థానికుల వివరాల ప్రకారం వైష్ణవి యూట్యూబ్ రా గుర్తింపు పొందింది. సుమారు రెండు సంవత్సరాల క్రితం మాదాపూర్ గ్రామానికి చెందిన చిత్తారి హరిబాబు ను అదే గ్రామానికి చెందిన యూట్యూబార్ వైష్ణవి ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా బార్య భర్తలకు చిన్నపాటి మనస్పర్థలు వస్తున్నట్లు అనిపించిందని అన్నారు. సోమవారం రాత్రి దంపతుల మధ్య గొడవ జరిగి హరిబాబు ఆగ్రహంతో బార్య వైష్ణవి కడుపుతో ఉన్నాడని ఆలోచన లేకుండా కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో కడుపులో ఉన్న పాప తో వైష్ణవి అక్కడి కక్కడే చనిపోయింది. పోలీసులు ఎస్ ఐ చిరంజీవి మాట్లాడుతూ వైష్ణవి తండ్రి దుర్గా ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## పకృతి వ్యవసాయ సూత్రాలపై రైతులకు అవగాహన

**ముస్తాబాద్ మార్చి 17 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక లో ఏటిఎంఎ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం. యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు శ్రీ రామారావు రైతులకు వ్యవసాయంలో కొత్త పద్ధతులు అవలంబించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం . మంచి దిగుబడులు సాధించుకోవడం గురించి వివరిం చారు. మండల వ్యవసాయ అధికారి కె.అనుష మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ . సహజ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడే విధానం గురించి సూచనలు ఇచ్చారు. ముస్తాబాద్ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకి మట్టి నమూనా సెకారించి నేల ఆరోగ్య కార్డులు ఇవ్వడం జరిగింది . సి ఆర్ పి దేవిక, నందిని, లావణ్య, ఈ సమావేశానికి ముస్తాబాద్ మండలానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు హజరయ్యారు.ముస్తాబాద్ మండలం అన్నీ క్లస్టర్ల ఏ ఈ ఓ అనూష, కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు సందేహాలు అడిగి, నిపుణుల సూచనలు తీసుకొని వ్యవసాయంలో ఆధునిక మరియు సహజ పద్ధతులను అనుసరించేందుకు ఆసక్తి చూపించారు.

# ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

## సర్పంచ్ మోర లక్ష్మీరాజం





**తంగళ్ళపల్లి మార్చి -17(జనంసాక్షి).**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఏం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాత శిశు, కోశర బాలికల, వృద్ధుల సేవలు, పాఠశాల పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరాలు, గర్భిణీ స్త్రీలకు సేవలు, రక్తహీనత పరీక్షలు, కంటి పరీక్షలు వివిధ రకాల వైద్య సేవలను అందించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రాణాలికను తీసుకువచ్చి ప్రతి గ్రామంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హెల్త్ క్యాంప్ లో వైద్యులు అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, మచ్చ శ్రీనివాస్, సుద్దాల కరుణాకర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమీర్, వైద్యులు ఆకాష్, సాయికుమార్, సాయిదీప్, సాధన, శ్రీనిక,ప్రతిభ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఉగాది పంచాంగం మును ఆవిష్కరించి ఆడిషినల్ కలెక్టర్ రాజగౌడ్

**జనం సాక్షి రాయికల్ :**
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగం మును ఆవిష్కరించి జగిత్యాల జిల్లా ఆడిషినల్ కలెక్టర్ శ్రీ రాజగౌడ్ ఉగాది పండుగను పురస్కరించుకొని నూతన పంచాగము బుక్ ఆవిష్కరించారు ... ఇట్టి కార్యక్రమము లింగాయత్ సమాజం శ్రీ అంగడి మఠం భునేశ్వర్, నిరంజన్, గురులింగు మఠం వినయ్ ,చిట్యాల భూమయ్య మహేష్ తదితరులు ఫాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి జైలు శిక్ష



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ముగ్గురికి 6000 రూపాయల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడపరాదని.. నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగు తుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ తెలిపారు.




# త్వరలో బార్ అసోసియేషన్ ఎన్నికలు

**మెట్ పల్లి, మార్చి,17(జనం సాక్షి )**
మెట్ పల్లి బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను త్వరలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం అత్యవసర ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించేదుకు సీనియర్ న్యాయవాదులు అయినా జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భాను మూర్తిలను ఎన్నికల అధికారులుగా నియమించినట్టు తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం మహిళా రిజర్వేషన్ కల్పించాం అని తెలిపారు. ఎన్నికల అధికారులు బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఇందుకు సంబందించిన నియామక పత్రం మరియు ఓటరు లిస్ట్ వారికీ అందించామని తెలిపారు . ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, కోశాధికారి పడిగేల శ్రీనివాస్, గ్రంధాలయం కార్యదర్శి పులి నర్సయ్య, మహిళా ప్రతినిధి ఆకుల మానస, సభ్యులు అలాల సత్యనారాయణ, కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్, గజ భీంకర్ వెంకటేష్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ◆తహసీల్దారు కార్యాలయం ముందు నిరసన
- ◆వినతిపత్రం అందజేత
- ◆అమలు చేయకపోతే ఆందోళనలె అని హెచ్చరిక



**శంకరపట్నం మార్చి17 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రావడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పర్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆద్వర్యంలో శంకరపట్నం మండల తహసీల్దారు కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అనీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500లు, వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ల పెంపకం, చదువుకునే యువతులకు స్కూటీలు పంపిణీ, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం వంటి పథకాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, పంటలు పొట్టదశకు చేరుకున్న ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చెపాడతమని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో ప్రబుత్వానికి వినతిపత్రం అందజేషారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమిరెడ్డి, నాయకులు దొంగల రాములు, కొయ్యడ కుమార్, దాసారపు నరెందర్, మందాడి జగ్గారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, సుధగోని శ్రీనివాస్, రాజిరెడ్డి వీరార్జున్, బిజిలి సారయ్య, అంతం రాజిరెడ్డి, గౌరవేణి శ్రీనివాస్, పోతునూరి రాజు, వెంగళ ప్రవీణ్, పంజాల అనిల్, బోడ తిరుపతిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోమశేఖర పిల్లల దవఖానకు పార్కింగ్ ఎక్కడ



**ముస్తాబాద్ మార్చి 17 (జనం సాక్షి)**
రద్దీగా ఉండే మెయిన్ రోడ్డుపై వాహనాలు ఆపడం వలన సామాన్య ప్రజలకు కాలినడక పోవాలంటే ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోవడం లేదు. సోమశేఖర పిల్లల హాస్పిటల్ ముందు పార్కింగ్ రోడ్లపైన వాహనాలు పోలీసులు కూడా చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్స్ వాహనాలు రోడ్ల పైన నిలుపుదల సోమశేఖర పిల్లల హాస్పిటల్ కి పార్కింగ్ స్థలం ఉంటేనే ప్రభుత్వ అనుమతులు ఇవ్వాలి. పేషెంట్ తో వచ్చే కుటుంబ సభ్యులకు కూడా విశ్రాంతి హాలు లేదు. రోడ్ల పైన నిలుపుదల అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు అని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు.

# కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్

**కరీంనగర్ క్రైమ్ మార్చి 17 ( జనం సాక్షి )**
టిజిఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్ రవీందర్ గారు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను కలవడం జరిగింది. ఎస్ఈ రవీందర్ గారితో పాటు డిటెక్నికల్ ఉపేందర్, డిఈ ఆపరేషన్ టౌన్ రాజ్యం, ఎస్ఏఓ రాజేంద్రప్రసాద్, ఇతరులు ఉన్నారు.



# మేయర్, కార్పొరేటర్ ను సన్మానించిన జ్యోతి నగర్ కాలనీ వాసులు

**కరీంనగర్ క్రైమ్ మార్చి 17 ( జనంసాక్షి)**
కరీంనగర్ లోని 50 డివిజన్ లో ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ ప్రవీణ్ రావు కు శాలువా కప్పి పుష్పగచ్చం అందజేసి గౌరవించారు. సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, కాలనీ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ప్రవీణ్ రావు, బిజెపి నాయకులు దయల సంజీవ్, ప్రభాకర్ జ్యోతి నగర్ కాలనీవాసులు వ్యమసాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# బడ్జెట్లో విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలి

## - మారం సందీప్-బండి రాజశేఖర్



పెద్దపల్లి,మార్చి 17(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ ప్రణాళిక రూపొందించుకోవాలని డిమాండ్ చేస్తూ (ఎబివిపి) పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మారం సందీప్, బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విద్యారంగానే విస్మరిస్తూ వస్తూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్న విధానాలు మారలేవు ముఖ్యమంత్రి మారుతున్న విద్యార్థుల జీవితాలు మారట్లేదు అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల గడిచాయి అయినప్పటికీ విద్యారంగంలో ఉన్న సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేని కారణంగా పేద బడుగు బలహీన విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆరోపించారు.జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో బోధన బోధనేతర సిబ్బంది లేని కారణంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు నోచుకోలేక మధ్యంతరాన చదువులు మానుకొని కూలీలుగా మారే దుస్థితికి ప్రభుత్వమే దిగజార్చిందని ఎద్దేవ చేశారు. విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను త్వరితగతిన చేయకపోగా విద్యార్థుల ఆశయాల పై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తుంది.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి పేద విద్యార్థుల జీవితాలను బాగు చేసే విధంగా విద్యారంగాన్ని మెరుగుపరిచి మౌలిక వసతులను హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులను కేటాయించాలని విద్యారంగానికి పెద్దపీట వేయాలనిలి ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ అజయ్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్,నాయకులు అభి నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# 3 విడుతలలో రైతు భరోసా నిధులు జమ

## - జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

## - మార్చి 25 వరకు కొత్త పట్టాదారులు బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలి



**పెద్దపల్లి,మార్చి 17(జనంసాక్షి) :** యాసంగి 2026 సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను మూడు విడుతలలో విడుదల చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 22న సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ నూనె ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాసంగి సీజన్ 2026 రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని, మన జిల్లాకు సంబంధించి 1,51,300 మంది రైతుల ఖాతాలలో 162 కోట్ల 52 లక్షల రూపాయలు మూడు దఫాలుగా విడుదల ఏప్రిల్ నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు.ఫిబ్రవరి 28 నాటికి జారి అయిన పట్టాదారు పాస్ పుస్తకాల కు సంబంధించిన రైతులకు రైతు భరోసా చెల్లించడం జరుగుతుందని, నూతనంగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా నిధుల కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాలని, ఇతర వివరాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

# ఆరవ వార్డు అభివృద్దే నా లక్ష్యం

## - ఆరవ వార్డులో ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తా

## - ప్రజా పాలన ప్రగతి,ప్రణాళిక కార్యక్రమంలో భాకం సాయికిరణ్!!!



**సుల్తానాబాద్,మార్చి 17(జనంసాక్షి) :** ఆరవ వార్డులో నిరంతర అభివృద్ధి చేయడమే ఆ యొక్క లక్ష్యమని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయి కిరణ్ స్పష్టం చేశారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి,ప్రణాళికలో భాగంగా ఆరో వార్డులో జరిగిన వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. జెసిబి సహాయంతో పాత కాలువలలో ఉన్నటువంటి చెత్త చేదారాన్ని తీసివేసి శుభ్రం చేశారు. అంతేకాకుండా నరసయ్య కుంట రోడ్డు ఆరవ వార్డు ప్రజలకు నడవడానికి ఇబ్బందులు పడుతుండడంతో కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే రోడ్డు పనులను మొరం పోసి వార్డు ప్రజలకు నడవడానికి అనుకూలంగా ఉండే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన ప్రజా పాలన ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా వార్డులలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని ఒక్కటొక్కటిగా నెరవేరుస్తానని భాకం సాయికిరణ్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో ఆరవ వార్డులో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని సాయికిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి మధు, న్యాతరి శంకర్,దేవేందర్ కుమార్,ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజు,కొండ్ర ప్రణయ్,రాహుల్, ఆది,జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎం ఎన్ ఎఫ్,పై అవగాహన కార్యక్రమం



**సుల్తానాబాద్,మార్చి 17(జనంసాక్షి) :** మండలంలోని అల్లిపూర్ రైతు వేదికలో నేచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారి కాంతారావు, వ్యవసాయ అధికారి పైడితల్లి, సహాయ వ్యవసాయ అధికారి రవితేజ, అలీపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్, హాజరయ్యారు.మియ్యాపూర్ క్లస్టర్కు చెందిన చిన్నబొంకూరు, రెబ్బలదేవ్ పల్లి గ్రామాల నుండి సుమారు 125 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సహజ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు.కృషి సఖీలు స్వప్న, మంజుల సమన్వయంతో రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు, ఎన్ ఎం ఎన్ ఎఫ్,కిట్లు పంపిణీ, భూసార పరీక్ష కార్డు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులను సహజ వ్యవసాయం వైపు మళ్లి, ఖర్చులను తగ్గించుకొని, భూమి సారాన్ని పెంచుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగాబిజెపి ర్యాలీ

**సుల్తానాబాద్,మార్చి 17(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిజెపి సుల్తానాబాద్ మండలాధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ,కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాల ను తెలియపరుస్తూ ప్రభుత్వం నిరుద్యోగులకు యువతి యువకులకు హామీలను విస్మరించడం జరిగిందని, అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వితంతు వృద్ధులకు పింఛన్లు రైతులకు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ సకాలంలో చెల్లించాలని రుణమాఫీ సంపూర్ణంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు 1,00,116/- లతో పాటు తులం బంగారం ఇవ్వాలని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500/- చెల్లించాలని ప్రభుత్వా న్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల సురేష్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,అమరగని ప్రదీప్ కుమార్,కాసెగోని నిర్మల, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నల్ల మనోహర్ రెడ్డి, చాటరాజు రమేష్,ఎర్రంశెట్టి మునిందర్,కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,యువ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,శశివర్ధన్, మల్కా భాగ్యలక్ష్మి, ఉషణ అన్వేష్, బండారి లత,దాసరి చందు,పొన్నం శ్రీనివాస్,ఐలవేణి శ్రీనివాస్, గుడ్ల వెంకటేష్,శంకర్, కిరణ్,రామకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

## - కేసు నమోదు , సిలిండర్లు సీజ్



**సుల్తానాబాద్,మార్చి 17(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు, హోటళ్లపై, సివిల్ సప్లై అధికారులు మంగళవారం, అకస్మిక దాడులు నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న, 8 సిలిండర్లు సీజ్ చేసి, ఐదు హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

# మల్కపేట సర్పంచ్ వినతికి స్పందించిన అధికారులు

## - నీరులేక ఎండిపోతున్న పంటలకు నీటి విడుదల



కోనరావుపేట(జనంసాక్షి): కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని రిజర్వాయర్ ను అనుకొని ఉన్న పొలాలకు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితిని రైతులు మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే జిల్లా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కాలువ ద్వారా నీటిని అందించాలని తెలుపడంతో అధికారులు సానుకూలంగా స్పందించి హుటాహుటిన కాలువ పక్కన ఉన్న ఒర్రె ద్వారా రిజర్వాయర్ కింద ఉన్నటువంటి పొలాలకు నీటిని విడుదల చేశారు .తమ సమస్యను సకాలం లో తీర్చి పంటపొలాలను సస్యశ్యామలం చేసిన మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజుకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# నరసయ్య కుంట రోడ్డు మరమ్మత్తు చేయించిన వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్



**సుల్తానాబాద్,మార్చి 17(జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఆరవ వార్డులో నిర్వహించిన, కార్యక్రమంలో భాగంగా, ఆరవ వార్డు ప్రజల వినతి మేరకు నరసయ్యకుంట రోడ్డును చదును చేసి,ఆరవ వార్డు ప్రజలు నడు చుటకు ఏ లాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు కిరువైపులా మొరం పోసి, పనులు చేపట్టినట్లు ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ తెలిపారు.ఈ సందర్భం గా బాకం సాయి కిరణ్ కు ఆరవ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





## ఉగాది పర్వదిన వేడుకల కోసం ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

**వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సాయంత్రం దేవాలయానికి రానున్న హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామిజీ**





**కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతిల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో ఉగాది మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గురువారం తెల్లవారుజామున 4:30 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకపూజ, విశేష అలంకరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి ఆలయంలో ఉగాది పచ్చడిని అమ్మవారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా అందించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే వేద పండితుల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ వివరములు, రాశి ఫలాలు తదితర విశేషాలను తెలుసుకోవడానికి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు ఆలయంలో నిర్వహించనున్నారు. పంచాంగ శ్రవణ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామితో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. శ్రీ మహాశక్తి ఆలయంలో ఉగాది వేడుకలు ఎంతో వైభవంగా ఆధ్యాత్మికత శోభతో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుండడంతో దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటున్న దృశ్య, తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దేవాలయం వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ఉగాది పర్వదిన వేడుకలకు భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# నగర అభివృద్ధికి నిధులు కేటాయించండి

**సుడా చైర్మన్ ను కలిసిన కార్పొరేటర్లు**

**సానుకూలంగా స్పందించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, మార్చి 17 (జనంసాక్షి) :** డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని పలువురు కార్పొరేటర్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని కలిసి కోరారు. కొన్ని ప్రాంతాల్లో అత్యవసరంగా పనులు చేయాల్సిన అవసరం ఉందని, రోడ్లు, డ్రైనేజీలు లేక పాతవి దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సుడా నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాలని నరేందర్ రెడ్డి ని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సుడా చైర్మన్ ఇప్పటివరకే నగరంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, పలు ప్రాంతాల సుందరీకరణ తదితర పనులను 20 కోట్ల పైన వెచ్చించామని, తప్పకుండా అవసరమైన చోట పనులు చేపడుతామని సమస్యలు గుర్తించి ఎక్కడెక్కడ అవసరమో ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేస్తే టెండర్లు పిలిచి, కార్పొరేటర్లను పిలిచి పనులు చేపడుతామని పేర్కొన్నారు. సుడా చైర్మన్ ను కలిసిన వారిలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, చాడగొండ బుచ్చిరెడ్డి, గంట శ్రీనివాస్, వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, ఆకుల ఉదయ్ తదితరులు ఉన్నారు.

## "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (జనంసాక్షి) :** మహమ్మద్ ప్రవక్త బోధనలు చాలా విలువైనవని, మానవ శ్రేయస్సుకై ఉపకరిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్లోని కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఇఫ్తార్ విందుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు చేసేటువంటి కఠినమైన ఉపవాస దీక్ష చాలా సత్ఫలితాలు ఇవ్వడమే కాకుండా వారి జీవితంలో విజయాలు అందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. నరేందర్ రెడ్డి చేసేటువంటి సేవలు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... వివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆరంభం నాటి నుండి ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని, ప్రవక్త ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని, సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కుమార్, పలువురు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియా సీహెచ్‌పీలో అత్యధిక బొగ్గు రవాణా



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 17 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ రామగుండం-2 ఏరియా సీహెచ్‌పీ ద్వారా 2023-24 సంవత్సరంలో 93.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందని ఏరియా జీఎం బండి వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గతంలో ఎప్పుడు లేనంతగా 2025-26 సంవత్సరానికిగాను మార్చి 15వరకు అత్యధికంగా 93.29 లక్షల టన్నుల బొగ్గును గూడ్స్ రైలు, లారీల ద్వారా వినియోగదారులకు రవాణా చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ సందర్భంగా జీఎం సింగరేణి కార్మికులను, మహిళా ఉద్యోగులను, సూపర్ వైజర్లను, అధికారులను యూనియన్ నాయకులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా ఆసుపత్రి లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతాయి

**మధ్యవర్తులతోమోసపోవద్దు: డాక్టర్ కే శ్రీధర్ (సూపరిండెంట్)**



పెద్దపల్లి,మార్చి 17(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలు జిల్లా కలెక్టర్, నేతృత్వంలో వారధి సొసైటీ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి. కావున ఉద్యోగం కావాలనుకునే ఆశావహులు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వారధి సొసైటీలో నమోదు చేసుకోవచ్చు. మధ్యవర్తులు, దళారులు చెప్పే మాటలకు మోసపోవద్దు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే నమ్మకండి. అదేవిధంగా మా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి సర్వదా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మేము మరియు మా సిబ్బంది ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటాము అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులు పశువులకు వ్యాక్సిన్‌లు వేయించాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 17, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల పశువులు ఉన్న రైతులు, పశువులను పోషిస్తున్నవారందరు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాక్సిన్‌లు వేయించాలని సర్పంచ్ అంది సుభాష్ గ్రామస్తులను కోరారు. పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో గ్రామంలో పశువులకు వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్లు వేసి ట్యాగులు వేశారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్ రేణుక, శ్రీనివాస్, సిబ్బంది, ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో మేనేజ్‌మెంటు సమావేశం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 17 (జనంసాక్షి):** సింగరేణి సెక్టార్-3 ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుందర్రాజు అధ్యక్షత వహించగా ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య, జీఎం ఎడ్యుకేషన్ ఎస్. వెంకటాచారిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా, పిల్లల భవిష్యత్తు ధ్యేయంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి యాజమాన్యం సీబీఎస్ఈ స్కూల్ను ఏర్పాటు చేసిందన్నారు. దీనికి అనుగుణంగానే అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయిస్తున్నామని తెలిపారు. పిల్లలు దూర ప్రాంతాలకు కార్పొరేట్ కాలేజీలకు వెళ్లి చదివే స్తోమత అందరికీ ఉండనందున హైస్కూల్ నుండి కాలేజీ వరకు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. స్కూల్ పిల్లలు సెల్‌ఫోన్లు తీసుకురాకుండా చూడాలని, స్కూల్ ఆవరణలో టీచర్స్ ఇంగ్లీషులో మాట్లాడాలని, పిల్లలకు లంచ్ టైంలో భోజనశాల కోసం మరింత సౌకర్యంగా ఏర్పాటు చేయాలని, చదువులో వెనుకబడిన పిల్లల పట్ల మరింత శ్రద్ధ తీసుకొని మంచి ఫలితాలు రాబట్టాలని పలు సూచనలు చేశారు. అందుకు జీఎం ఎడ్యుకేషన్ వెంకటాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు సానుకూలంగా స్పందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులకు, త్వరలో పదవి విరమణ పొందనున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ అరవింద్‌రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ జే. సునిత, సీబీఎస్ఈ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్, చైతన్య టెక్నో స్కూల్ ఎన్‌టిపిసి ఉదయ్ కుమార్, పేరెంట్స్ దీపిక, టీచర్స్ వి. శ్రీనివాస్, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ..ఆహారంపై శ్రద్ధ తీసుకోవాలి



- నూనె వస్తువులు, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి
- రాత్రి వేళ అతిగా భోజనం ప్రమాదం
- ప్రతిరోజూ నిర్ణీత సమయంలోనే నిద్ర మంచిది
- కాలానుగుణ పండ్లతో ఏకాగ్రత పెంపు
- 'జనం సాక్షి'తో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

హుజూరాబాద్, మార్చి 17 (జనంసాక్షి ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. అయితే పరీక్షల సమయంలో కొంత మంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవడం, త్వరగా అలిసిపోవడం వంటివి జరుగుతుంటాయి. ముందుగా మానసిక ఒత్తిడి నుంచి బయటపడాలని, ఆ సమయంలో ఆరోగ్యంగా ఉండేలా ఆహారంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని
ప్రభుత్వ వైద్యులు, సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి చెబుతున్నారు. మంగళవారం ఆయన 'జనం సాక్షి'తో మాట్లాడారు. వివరాలు ఆయన మాట్లల్లోనే..

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..**

విద్యార్థులు వేళకు భోజనం చేయాలి. ఉదయం త్వరగా జీర్ణమయ్యే అల్పాహారం, మధ్యాహ్నం సంప్రదాయ భోజనం మితంగా మాత్రమే తీసుకోవాలి. మాంసాహారం, నూనెలు ఎక్కువగా ఉండే పదార్థాలు జోలికి వెళ్లొద్దు. రాత్రి సైతం ఇదే విధంగా నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం చేయాలి. ఉదయం సకాలంలో నిద్రలేస్తే రోజు మొత్తం చురుకుగా ఉంటారు.

**పరీక్ష రోజు ఎలా? :**

ఉదయం అల్పాహారంలో ఇండ్లీ, దోసె, ఉప్మా, పాలు, పండ్లు ఉండేలా చూసుకోవాలని. మధ్యాహ్నం అన్నం, చపాతి, కూరగాయాలు, ఆకుకూరలు, పెరుగు, సాంబార్ వంటివి తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. రాత్రి అన్నం లేదా చపాతి పప్పు వంటివి తక్కువ మోతాదులో తీసుకోవాలి.

**ఆహారానికి, నిద్రకు సంబంధం :**

సాధారణంగా రాత్రివేళలో అతిగా భోజనం చేస్తే నిద్రపట్టదు. ఈ సమయంలో వేపుళ్లు, చిప్స్, తీపి పదార్థాలు, చాకెట్లు తినకూడదు. కాఫీ, టీ, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటి వల్ల నిద్రలేమికి గురయ్యే ప్రమాదం ఉంది. తిన్న వెంటనే పుస్తకం పట్టుకుంటే నిద్ర ముంచుకొచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనీసం 10 నుంచి 15 నిమిషాల పాటు వాక్ చేయడం మంచిది. ప్రతి రోజూ ఒకే నిర్ణీత సమయంలోనే నిద్రపోవాలి. కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోతే పడుకునే ముందు తీసుకున్న ఆహారం సైతం సక్రమంగా జీర్ణమై ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉంటారు.

**భోజనంలో వేటికి ప్రాధాన్యం:**

సమతుల ఆహారానికి ప్రాధాన్యంమివ్వాలి. భోజనంలో పోషకాలు, కార్బోహైడ్రేట్లు ఉండేలా చూసుకోవాలి. ఇందుకు పప్పుధాన్యాలు, చపాది, అన్నం, కూరగాయాలు, వంటివి తీసుకోవాలి. తక్కువ మోదా ఉన్న నూనె పదార్థాలు మాత్రమే తీసుకోవాలి. కాలానుగుణంగా పండ్లు తీసుకుంటే ఏకాగ్రత పెరుగుతుంది. అతిగా భోజనం చేస్తే ఆరోగ్యం సమస్యతో పరీక్షలపై ప్రభావం చూపుతుంది. నీళ్లు ఎక్కువగా తాగాలి. అల్పాహారంలోనూ తేలికపాటి ఆహారం ఉంటే మంచిది. రోజూ ఉదయం డ్రైఫ్రూట్స్ తీసుకుంటే అలసట నుంచి ఉపశమనం పొందవచ్చు.

డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

## డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్‌కు వ్యతిరేకంగా డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ అవగాహన కార్యక్రమం



కరీంనగర్ మార్చి 17 జనం సాక్షి
యువతను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ స్టేడియంలో డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజఈఎ జిల్లా కమిటీ ప్రచురించిన అవగాహన కరపత్రాలను యువతకు, క్రీడాకారులకు, ప్రజలకు పంపిణీ చేస్తూ చెడు వ్యసనాల ప్రమాదాలపై చైతన్యం కల్పించారు. కాలంలో యువతలో డ్రగ్స్ మరియు గంజాయి వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోందని, ఇది వారి భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసే పరిస్థితికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల మాఫియా పనిచేస్తోందని పేర్కొన్నారు.అలాగే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ యువతను ఆర్థికంగా దెబ్బతీస్తూ, కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన అన్నారు. కొద్దిసేపు సరదాగా ప్రారంభమైన బెట్టింగ్ అలవాటు, తర్వాత పెద్ద స్థాయిలో అప్పుల బారిన పడేలా చేస్తుందని, దీనివల్ల అనేక కుటుంబాలు కష్టాల్లో పడుతున్నాయని తెలిపారు.డ్రగ్స్, గంజాయి వాడకం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ, నేరాలకు దారి తీస్తుందని, యువత తమ జీవిత లక్ష్యాలను కోల్పోయే ప్రమాదం ఉందని నరేష్ పటేల్ హెచ్చరించారు. కాబట్టి ప్రతి యువకుడు ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్య, ఉపాధి, క్రీడలు వంటి సానుకూల మార్గాలను ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.
అదేవిధంగా, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిత్యం పర్యవేక్షణ ఉంచాలని, అనుమానాస్పద ప్రవర్తన గమనిస్తే వెంటనే స్పందించాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తేనే యువత భవిష్యత్తు రక్షించ బడుతుందని అన్నారు.
ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం డ్రగ్స్ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై పూర్తి స్థాయి నియంత్రణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ అవగాహన కార్యక్రమానికి యువత నుండి విశేష స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,శివ కుమార్,సహాయ కార్యదర్శి అరవింద్ నాయకులు, ప్రకాష్, నితిన్, కిట్టు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శాలపల్లె లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయితీ పరిధిలోని శాలపల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. ఎస్. అన్వర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, వార్డు సభ్యులు మోర అనూష, కొలిపాక వెంకన్న తదితరులు కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా పనులను ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ఈజీఎస్ నిధుల నుంచి పది లక్షలు మంజూరు చేయడం జరిగింది. సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం పది లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సిద్ది పల్లె గ్రామపంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప రాజ్ కుమార్, బంగారు శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించాలి



**కరీంనగర్ క్రైమ్ మార్చి 17 ( జనంసాక్షి)**
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కోరినప్రముఖ సంఘ సేవకులు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ సంఘ సేవకులు, బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులతో మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాలల హక్కుల కోసం బాల్య వివాహ నిర్మాణ కోసం గత రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిన్నారి బాలబాలికల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కోరుతూ 16 ఏళ్ల లోపు పిల్లలకు సామాజిక మాధ్యమాల వినియోగంపై నిషేధం విధించాలని ఆయన కోరారు సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల పిల్లల్లో కంటి చూపు ఏకాగ్రత లోపం, నిద్రలేమి, నిరుత్సాహం పెరుగుతున్నాయి. హింసాత్మక విషయాలు అపరిచితులతో పరిచయాలు సైబర్ వేధింపులు పిల్లల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి ఆయన అన్నారు అలాగే పిల్లల కోసం కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే తీసుకున్న చర్యలు ఆదర్శమని ఆయన పేర్కొన్నారుతెలంగాణలో కూడా నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు కాబట్టి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని జరుగుతున్న శాసనసభ సమావేశంలో చట్టం చేయాలని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర కమిటీ నుండి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## ఆదివరాహ స్వామి దేవస్థానంలో టెండర్లకు ఆహ్వానం





మంథని, ( జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారహా స్వామి దేవస్థానంలో ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 ఆర్థిక సంవత్సరం కాల పరిమితి కి గాను కిరాణా సామాగ్రి సరఫరా, కూరగాయల సరఫరా, పెరుగు సరఫరాకు సీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీన ఉదయం 10:40 నిమిషాలకు ఆలయ ఈవో సమక్షంలో సీల్డ్ కవర్ లో టెండర్లు వేయాల్సి ఉంటుందని 11 గంటలకు టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్ణయించిన దరఖాస్తు ఫీజు చెల్లించడంతోపాటు నిర్ణయించిన డిపాజిట్ మొత్తాన్ని డీడీ రూపంలో తీసుకురావాల్సి ఉంటుందని.. పూర్తి వివరాల కోసం ఆదివారాహస్వామి ఆలయంలో సంప్రదించాలని కోరారు.
ఉగాది ఉత్సవాలకు ముస్తాబైన ఆదివరాహ స్వామి ఆలయం తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలకు మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానం ముస్తాబు అవుతున్నది. ఉగాది పర్వదినాన పెద్దపల్లి జిల్లా నుంచే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ ఆదివరాహ స్వామిని దర్శించుకుంటారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. ఈ నెల 25న హుండీ ఆదాయం లెక్కింపు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని శ్రీ స్వయంభు ఆదివరాహ స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు లెక్కింపు చేయనున్నట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ప్రజలు, భక్తులు హుండీ ఆదాయ లెక్కింపులో పాల్గొనాలని సూచించారు.

## నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించిన పెద్దపల్లి జిల్లా సూపరింటెండెంట్ - డాక్టర్ కే శ్రీధర్

**పెద్దపల్లి,మార్చి 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ కే శ్రీధర్ మంగళవారం ధర్మారం మండలం నందిమేడారం ఆసుపత్రి నూతన భవనాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. అలాగే ప్రభుత్వంనుంచి ఆసుపత్రికి అందించిన వైద్య పరికరాలను కూడా పరిశీలించి, వాటి వినియోగంపై సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిమేడారం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రిని అత్యంత త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి కావలసిన అన్ని ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.